RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :208 | మంగళవారం 08 ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



## మద్యం అమ్మకాల జోరు

2లో



## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు

2లో

# హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

- విద్యార్థులపై కేసుల ఉపసంహరణ
- ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం
- కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్
- పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి
- టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ



హైదరాబాద్:,**మనసాక్షి:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను

మిగతా 2లో

# వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.50 పెంపు

- మరోమారు వాతలు పెట్టిన కేంద్రం
- గ్యాస్ ధర సిలిండర్‌కు రూ.50 పెంపు
- పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం



గృహావసరాలకు వినియోగించే వంటగ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం సోమవారం రూ.50 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు మంగళవారం నుంచే అమల్లోకి రానున్నాయి.

న్యూఢిల్లీ,,**మనసాక్షి:** పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం

మిగతా 2లో



## వారణాసిలో దారుణ ఘటన

బాలిక కిడ్నాప్..వారంపాటు సామూహిక అత్యాచారం

2లో



## దిల్‌సుఖ్ నగర్ పేలుళ్లపై నేడు తీర్పు

2లో

## తెలంగాణలో ఎండలు పెరుగుతాయ్.. వర్షాలూ పడతాయ్

హైదరాబాద్:,**మనసాక్షి:** రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి. రానున్న మూడు రోజుల వ్యవధిలో నాలుగు డిగ్రీల వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు మంగళ, బుధ వారాల్లో పలు జిల్లాల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడగా.. 48 గంటల వ్యవధిలో పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. బిహార్ నుంచి ఝూర?ండ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా ఉత్తర తెలంగాణ వరకు ద్రోణి ఏర్పడింది. దీని ఫలితంగా రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. సోమవారం నిజామాబాద్‌లో సాధారణం కన్నా 3.2 డిగ్రీలు పెరిగి 42.5 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 2.1 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగి 42.3 డిగ్రీలుగా నమోదయింది.



## సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్,,మనసాక్షి:: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.







2లో

## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె

టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు

# మార్కెట్లో మండే మంటలు



## భారీగా నష్టపోయిన సూచీలు సెన్సెక్స్ 3వేలు...నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం

ముంబై,,**మనసాక్షి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా

మిగతా 2లో




# మార్కెట్లో మండే మంటలు





345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాక్‌లు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం

కనిష్ఠానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రెజ్ కన్స్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

## వారణాసిలో దారుణ ఘటన

**వారణాసి:** ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. 19ఏళ్ల బాలికను కిడ్నాప్ చేసిన దుండగులు ఆమెపై వారం రోజుల పాటు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కిరాతక ఘటనలో మొత్తం 22 మంది నిందితులు కాగా.. ఆరుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. వారణాసికి చెందిన బాలిక మార్చి 29న స్నేహితుడి ఇంటికి వెళ్లేందుకు తన ఇంటి నుంచి బయల్దేరింది. గతంలో పలుమార్లు ఇలాగే వెళ్లినా.. సురక్షితంగా ఇంటికి చేరుకొనేది. కానీ, ఆరోజు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఏప్రిల్ 4న కిడ్నాపర్లు ఆమెను ఓ రోడ్డులోని కూడలిలో మత్తు మందు ఇచ్చి వదిలి పెట్టగా..

సమీపంలోని తన ఫ్రెండ్ ఇంటికి ఎలాగో చేరుకుంది. దీంతో వారు ఆమెను ఇంటికి చేర్చారు. దీంతో తనపై జరిగిన దారుణాన్ని బాలిక తన తండ్రికి చెప్పడంతో కుటుంబ సభ్యులు ఏప్రిల్ 4న పోలీసులను ఆశ్రయించారు. పలుచోట్లకు తీసుకెళ్లి తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని బాలిక చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అదేరోజు రాత్రి హుకుల్‌గంజ్, లల్లాపుర ప్రాంతాలకు చెందిన పలువురిని అరెస్టు చేశారు. నిందితుల్లో కొందరు మైనర్లు సైతం ఉన్నట్లు సమాచారం. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని వివరించారు.

## దిల్‌సుఖ్ నగర్ పేలుళ్లపై నేడు తీర్పు

**హైదరాబాద్:** దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారంతెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## మద్యం అమ్మకాల జోరు

### భారీగా పెరిగిన తెలంగాణ ఆదాయం

హైదరాబాద్: తెలంగాణలో మద్యం అమ్మకాల జోరుతో ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లుగా అధికారులు వెల్లడించారు. 2024-25లో శాఖకు 34,600 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం ధరఖాస్తుల రూపంలో ఆదాయం రూ. 264.50 కోట్లు వచ్చిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పన్నుల రూపంలో రూ. 7000 కోట్ల సొమ్ము వచ్చిందని వెల్లడించారు. 2024-25లో సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే బీర్ల అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల కనిపించిందని తెలిపారు. బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు- సరపరా నిలిపి వేయడంతో తగ్గుదల కనిపించింది. బీర్ల ధరలు పెంచడంతో బీర్ల అమ్మకాలు కొద్దిమేర తగ్గిపోయాయి. 2024-25 అర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సెల్స్ పెరిగాయి. గతంతో పోలిస్తే ప్రతి సంవత్సరంలాగ తెలంగాణలో మద్యం అమ్మకాల్లో పెరుగుదల కనిపించిందని అధికారులు తెలిపారు.

## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్




హైదరాబాద్: ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఎసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను

దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్టనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

## వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.50 పెంపు



కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్థరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

## హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహారణ



వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం



హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

## రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్దిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది.

RNI.Title code : TELTEL 02072
manasakshi.in
# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి
BREAKING EDITION
epaper.manasakshi.in
నల్గొండ హైదరాబాద్
సోమవారం 07 ఏప్రిల్ 2025



## వైభవంగా రామయ్య పట్టాభిషేకం

**హైదరాబాద్:,మనసాక్షి:** భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమా చంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహెూత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహెూత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా

ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహెూత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

**పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి బిజెపి, బిఆర్ఎస్ రెడూ ఒక్కగూటి పక్షులే కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు**



**హైదరాబాద్: ,మనసాక్షి:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు.

## నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యులేట్ చేయలేదు



**హైదరాబాద్:,మనసాక్షి:** కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. జింకలు ఎందుకు రోడ్ల మీదకు వచ్చాయి.. ఇళ్లలోకి ఎందుకు వెళ్లాయి.. అవన్నీ వీడియోలు ఉన్నాయని క్రిశాంత్ తెలిపారు. అక్కడ జింకలు లేవు, నక్కలు ఉన్నాయని అంటున్నారని విమర్శించారు. కంచె గచ్చిబౌలి భూముల్లోకి ఎవరూ రావవద్దని ఆంక్షలు పెట్టారని.. ఇప్పుడు ఏఐతో వీడియోలు సృష్టించారని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసలు ఏఐ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. నిజంగానే అక్కడ జింకలు, నెమ్మళ్లు ఉన్నాయని జాతీయ స్థాయిలో నిరూపితమైందని తెలిపారు. అయినప్పటికీ

కాంగ్రెస్ ప్రభుత్వం తనపై నాలుగు కేసులు పెట్టిందని విమర్శించారు. జింకలు చనిపోవడానికి కారణమెవరు? ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. వీటికి

కారణం ఎవరైనా వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ జింకలు లేవని అందరితో వీడియోలు పెట్టిస్తున్నారని.. ఒక్కొక్కరికీ రూ.20 వేలు ఇచ్చి రీల్స్ చేయిస్తున్నారని మండిపడ్డారు.

## ఆర్టీసీ కండక్టర్‌కు సీఎం బంపర్‌ఆఫర్



**హైదరాబాద్:,మనసాక్షి:** ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్?చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కండక్టర్‌కు వేరే ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు.

## అడవితల్లి బాట కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం

**గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్**

**గత ఐదేళ్లలో కనీసం రోడ్లను కూడా వేయలేదు**

**చంద్రబాబును కోరిన వెంటనే 49కోట్లు విడుదల**



**విశాఖపట్టణం,మనసాక్షి:**: గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం తోణం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని,

ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటు న్నామని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

### కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు



**హైదరాబాద్:,మనసాక్షి:**తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్‌ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్టులు, హెలిప్యాడ్‌లు ఉంటాయి.

రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు.

## కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా

**హైదరాబాద్:,మనసాక్షి:** భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి



భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## ప్రజావాణికి 50 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



**సూర్యాపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశమందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.రాంబాబుతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో మొత్తం 50 ఫిర్యాదులు సమర్పించారని, శాఖల వారిగా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క తీమ్ "ఆరోగ్యకరమైన ప్రారంభం- ఆశాజనక భవిష్యత్తు" తల్లులు మరియు నవజాత శిశువులు ఆరోగ్యం, మనుగడను మెరుగు పరచడంపై దృష్టి పెడుతుందని కలెక్టర్ తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి బాడీ చెకప్ చేసుకోవాలని ,మనం తినే ఆహారం బట్టి మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం గురించి ,గుడ్ హ్యాబిట్స్ పై ప్రజలకు తెలిసే విధంగా ప్రచార కార్య క్రమాలు నిర్వహించాలని కలెక్టర్ జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. ప్రభుత్వం కూడా ప్రజా ఆరోగ్యం పై పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లోని అన్ని శాఖల ఉద్యోగుల కొరకు కలెక్టరేట్లో హెల్త్ క్యాంపు నిర్వహించి అందరి ఆరోగ్య పరీక్షలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎండాకాలం సందర్భంగా ఎండలు బాగా ఉన్నాయని అందరూ క్యాప్స్ ధరించాలని ఎక్కువగా ఫ్లూయిడ్స్ వాడాలని ఉద్యోగులు తమ వెంట వాటర్ బాటిల్స్ తప్పక ఉంచుకోవాలని తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద , పనికి ఆహర పథకం జరిగే ప్రాంతాలలో కూలీలకు తప్పక త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్, స్కూల్స్ , అంగన్వాడి కేంద్రాలు అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పాలన అధికారులుగా పనిచేయడానికి ఆసక్తి కలిగిన మాజీ విఆర్వోలు, వీఆర్ఏలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తేజస్ తెలిపారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన విన్నపాలను పరిష్కరించడంలో కొన్ని శాఖలు తగు చర్యలు తీసుకోవడం లేదని, మొత్తం జిల్లాలో ఇప్పటివరకు ప్రజావాణి ద్వారా 3462 దరఖాస్తులు రాగా వాటిలో 2780 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని 682 దరఖాస్తులు వివిధ కారణాల వల్ల పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా డిపిఓ 89, ఎంప్లాయిమెంట్ అధికారి 22 డిటిడిఓ 13 దరఖాస్తులు పోలీసు శాఖ వారి 52 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రజావాణిలో ఆరు దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్ కుమార్, జెడ్పిసిఈఓ వివి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్, డిఎంహెచ్వో కోటాచలం, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిటిడిఓ శంకర్ ,డి సి ఓ పద్మ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీష్ రెడ్డి, ఈడీఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ , ఇండస్ట్రియల్ అధికారి సీతారాం నాయక్ ,ఫిషరీస్ అధికారి నాగులు నాయక్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది



**సూర్యాపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపి రెడ్డి తెలిపారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వారు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో సాధకులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అనే నినాదానికి కట్టుబడి పని చేయాలన్నారు .అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే కొంతవరకైనా ఒక గంట ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు.లేనిచో ఉబకాయం, బద్ధకం, నీరసం, మధు మోహం, బిపి, క్యాన్సర్ , కీళ్ల నొప్పులు మొదలగు వంటి రోగాలకు గురి కావలసి వస్తుందన్నారు. వాటికి దూరంగా ఉండాలంటే ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు యోగాతో పాటు సరైన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా జీవించగలుగుతాం అని తెలిపారు. మన ఆరోగ్యం మీద మనకు తప్పని సరి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పాత సామెత నూటికి నూరు పాళ్ళు నిజం కావాలంటే యోగా చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలోఏ భయం లేకుండా ఏదైనా తినగలగడం దాన్ని జీర్ణించుకో గలగడం, హాయిగా నిద్రపోవడ మే మనిషి కి నిజమైన ఆస్తి అన్నారు.ఈ కార్యక్రమంలో పాద భాస్కర్ చారి వీ .లింగయ్య, వేల్పుల సుధాకర్ ,ఓ లింగయ్య , బాణాల శ్రీనివాస్, మంజుల, పద్మ, గోరంట్ల శ్రీనివాస్, మొదలగు సాధకులు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ

**రామసముద్రం,ఏప్రిల్ 07,మన సాక్షి:**



మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం కోసం సర్వ శిక్ష అభియాన్ పథకం కింద ప్రభుత్వం ముప్పై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ మస్తాన్ భీ తెలిపారు. సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించినట్లు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం నుండి ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల పరిరక్షణ కష్టంగా మారడంతో ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు . ఈ విషయమై విజయ్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే షాజహాన్ భాషా తో చర్చించి ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యేలా కృషి చేశారు.అంతేకాకుండా పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలు, రాళ్ళను తొలగించి పాముల బెడద నుండి విద్యార్థులకు,పాఠశాల సిబ్బందికి రక్షణ కల్పించారు. ప్రహరీ గోడ నిర్మాణపనులు చేపట్టడంతోపాటు పాఠశాల అభివృద్ధి కృషి చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ భాషా, విజయ్ కుమార్ గౌడ్ లకు పాఠశాల ప్రిన్సిపల్ మస్తాన్ బీ ఉపాధ్యాయు లు,విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.భూమి పూజ కార్యక్రమంలో టిడిపి నేతలు మాజీ సర్పంచ్ బందెల శివప్ప, వెంకట్రామిరెడ్డి, రామకృష్ణ, ఎల్.శివ.పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంగ్టి తహశీల్దార్‌గా సి.భాస్కర్



**కంగ్టి ఏప్రిల్ 07, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి తహశీల్దార్‌గా సి. భాస్కర్‌హా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన అబ్దుల్ నజీబ్ ఖాన్ సిర్గాపూర్ కు బదిలీ అయ్యారు. నారాయణఖేడ్ తహశీల్దార్ సి. భాస్కర్ కంగ్టికి వచ్చారు. నూతన తహశీల్దార్‌ను కార్యాలయ సిబ్బంది సన్మానించారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జుబేర్, రెవెన్యూ సిబ్బంది గుండు మోహన్, గోపాల్, సంజు, శీను, సాయిలు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేకం



**సూర్యాపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీసీతా రామ చంద్ర స్వామి వారి నవరాత్రి ఉత్సవములు పురస్కరించుకొని సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహొత్సవాన్ని మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు ధరూరీ రాఘవచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహించి, భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా ఈ పట్టాభిషేక మహొత్సవాన్ని కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, సురేఖ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. పట్టాభిషేక మహొత్సవాన్ని భక్తులకు అర్చకులు వివరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వార్కి వడిబియ్యం పోశారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రేమలత ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, హైమావతి, కోశాధికారి సోమ అశోక్, శోభ దంపతులు, కమిటీ సభ్యులు కర్నాటి రవి, కుక్కుడపు శ్రీనివాసు, సోమ సుమన్,షీలా శంకర్ , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు



**అర్వపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఇలాంటి వాహనాలను నడప రాదని అర్వపల్లి ఎస్సై సిహెచ్ బాలకృష్ణ అన్నారు. సోమవారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లు నడుపుతున్న వారిని పట్టుకొని, కౌన్సిలింగ్ కి ఫైన్ వేశారు.మొదటి సారి కాబట్టి ఫైన్ వేశామని రెండోసారి దొరికితే కేసు ఫైల్ చేస్తామని అన్నారు.ట్రాక్టర్లు, ఆటోలు, స్కూల్ బస్సులు, టూ వీలర్స్ ఏ వాహనమైన, ఇన్సూరెన్స్, లైసెన్స్ ,ఆర్ సి, ఉండాలని అన్నారు. అనుకోకుండా ప్రమాదాలు జరిగితే ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

**రోడ్ల పై దాన్యం ఆరబెట్టకూడదు:**

రైతులు పండించిన పంటలను వారి కల్లాలలో గాని కొనుగోలు కేంద్రాల్లో గాని ఆరబెట్టుకోవాలని, జాతీయ రహదారులపై ఆరబెట్టుకోకూడదని అర్వపల్లి ఎస్సై చింతకాయల బాలకృష్ణ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం ఆరబెట్టి, చుట్టూ రాళ్లుపేడుతున్నారని, వడ్లరాసుల పై, పట్టాలు కప్పడంతో రాత్రిపూట వాహనదారులకు కనిపించకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాలపై అన్ని గ్రామాలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. చెప్పిన వినకుండా రోడ్లపై ధాన్యం ఆరబెట్టి తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అర్వపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**



మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మంగళవారం ఉదయం 6 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అధికారి వాసా శ్రీకాంత్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చెట్ల కొమ్మలు తగలడం వలన విద్యుత్తు ప్రసారానికి అంతరాయం కలుగుతుందని అన్నారు. మంగళవారం అర్వపల్లి జాజిరెడ్డిగూడెం రెండు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. చెట్ల కొమ్మలను తొలగించిన అనంతరం విద్యుత్తును సరఫరా చేస్తామని అన్నారు.

# మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా కృష్ణప్ప

**రామసముద్రం ఏప్రిల్ 07,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజక వర్గం, రామసముద్రం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఆ పార్టీ సీనియర్ నాయకులు నీరుగట్టి కృష్ణప్ప నియమితులైనట్లు పార్టీ కేంద్ర కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా కృష్ణప్ప మీడియా ద్వారా తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి , మదనపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ , మదనపల్లి మాజీ ఎం మ్మెల్యే తిప్పారెడ్డి , మాజీ ఎంమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన మండల కన్వీనర్ కేశవరెడ్డి , జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సి హెచ్ రామచంద్ర రెడ్డి , మండల సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్ , రాష్ట్ర బిసి సెల్ సెక్రటరీ గెవన్న , మండల ఎంపీపీ కుసుమ కుమారీ , వైస్ ఎంపీపీ వెంకటరమణ రెడ్డి , మండల బిసి సెల్ అధ్యక్షులు ఆనంద్ , వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణా రెడ్డి , వైసీపీ ముఖ్య నాయకులుసి హెచ్ ప్రకాష్ మరియు వార్డు ఇంచార్జులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మీడియతో కృష్ణప్ప మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, ప్రజల సమస్యలను ప్రభుత్వ ముందుంచి సమర్థంగా పోరాడటానికి మా పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. నాకు అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించి, మండల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి నా శక్తి మేర కృషి చేసి, ప్రజల నమ్మకాన్ని, పార్టీ గౌరవాన్ని నిలబెట్టడమే నా లక్ష్యం అని తెలియజేశారు.

# వైసిపి మండల క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా రాజేష్

**రామసముద్రం,ఏప్రిల్ 07,మన సాక్షి:**



రామసముద్రం మండల వైసిపి పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా చెంబకూరు గ్రామపంచాయతీ, దిన్నిమీద ఎగువ హరిజనవాడ గ్రామానికి చెందిన టి. రాజేష్ ను వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, నియోజకవర్గ ఇన్చార్జ్ నిసార్ అహ్మద్ కు, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డికి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.మండల కన్వీనర్ కేశవరెడ్డికి,జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామచంద్రారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పదవి బాధ్యతతో పార్టీ కోసం శక్తి మేరా కృషిచేసి పార్టీ బలోపేతానికి అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ పేదల ఆరోగ్యానికి భరోసా

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 07, మన సాక్షి:**



ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ కి చెందిన తొట్ల ప్రకాష్ కుమార్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా 42,000 నలభై రెండు వేల రూపాయల ఆర్థిక సాయం మంజూరైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కెఆర్ కె.రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో అభివృద్ధిలోకి రావాలనుకోవడం అభినందనీయం: ఏఎస్పి నాగేశ్వర్ రావు

**సూర్యాపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**



యువత స్వశక్తి తో అభి వృద్ధిలోకి రావాలను కోవడం అభినందనీయ మని ఏఎస్పి ఏం. నాగేశ్వరరావు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ రోడ్ లో ఏర్పాటు చేసిన వసాభి కేఫ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయంగా వ్యాపారాన్ని నిర్వహించి అభివృద్ధిలోకి రావాలనుకోవడం శుభ పరిణామమని అన్నారు. నియమ నిబంధనలకు లోబడి రుచికరమైన తేనీరు, ఆహార పదార్థాలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. మహానగరాలకు దీటుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన వసాభి కెఫ్ ను పట్టణ ప్రజలు ఆదరించాలని కోరారు. నిర్వాహకులు చంద్రదీప్ మాట్లాడుతూ తమ కేఫ్ లో అన్నీ రకాల తేనీరుతో పాటు పిజ్జా, బర్గర్స్, చికెన్, వెజ్జ్ రోల్స్ తో పాటు అన్ని రకాల ఐసుక్రిమ్స్,టిఫిన్స్ లభిస్తయాన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంగోతు బావ్ సింగ్, దస్తగిరి, వీరయ్య, ఉదయ్ కుమార్, వీరయ్య, కృష్ణ తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారులతో భోజనం: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం,ఏప్రిల్ 07, మన సాక్షి:**



రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశ పెట్టడం శుభపరిణామమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కొల్చారం మండలం రాంపూర్ లో సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబం సభ్యుల తో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ సోమవారం జిల్లా కలెక్టర్ సన్న బియ్యం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కొల్చారం మండలం రాంపూర్ లో విస్తృతంగా పర్యటించి సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.

భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గరాజు కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతోమేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను 07 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, తాసిల్దార్ గఫర్ మియా, ఎంపీ ఓ కృష్ణవేణి సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 07,మన సాక్షి:**



రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని సూర్యాపేట తహసీల్దారు శ్యామ్ సుందర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట రూరల్ మండలం గాంధినగర్ నందు పిఎసిఎస్ పిల్లలమర్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నాడు సూర్యాపేట తహసీల్దారు శ్యామ్ సుందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడానికి సూర్యాపేట మండలంలో 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలు, ఐకెపి ఆధ్వర్యంలో 23 కేంద్రాలు, మెప్మా ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలు మొత్తం 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన తరువాత 48 గంటలలో రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే రవాణా చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేసవికాలం కాబట్టి తేమశాతం తక్కువగానే వుంటుందని, ఒక వేళ అకాల వర్షాలు వచ్చినప్పటికి ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేయాలని రైసు మిల్లర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్, ఎఈవొ స్వాతి, పిఎసిఎస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, నాగరాజు, నవకాంత్, వీరయ్య , రైతులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 07,మన సాక్షి :**



నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ఆర్థిక సమస్యలతో మనస్థాపాని గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది. సాగర్ ఎస్సై సంపత్ తెలిపిన వివరాల ప్రకారం హిల్ కాలని చెందిన నెల్లం శ్రీనివాసరావు నీటిపారుదల శాఖ విభాగంలో డిండిలో పనిచేస్తున్నారు ఆయనకు కొంతకాలంగా అనారోగ్యం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడటంతో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య విజయ శ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు జరుగుతున్నట్లు తెలిపారు. వీరికి ఇద్దరు పిల్లలు ఒక ఆడ ఒక మగ సంతానం కలరు.

# నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలి



**పెన్ పహాడ్,ఏప్రిల్ 07,మన సాక్షి:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ తాహసిల్దార్ ధారావత్ లాలు నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మహమ్మదాపురం,అనాజిపురం గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిపిఎం ఆంజనేయులుతో కలిసి తాహసిల్దార్ లాలూ నాయక్ ప్రారంభించి నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. ధాన్యం దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని ఆయన అన్నారు. రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మేడి మలుపు దామోదర్ రెడ్డి, అత్తి కేశవులు , ఏపిఎం అజయ్ నాయక్, ఏవో బానోత్ అనిల్ కుమార్, ఏ ఈ ఓ కోడి మురళి, గండు స్వప్న, కార్యదర్శి విద్యాసాగర్, లక్కపాక హరీష్ ,తండు సరిత, నూకల నాగమ్మ, ధనలక్ష్మి ,ఇన్చార్జి సిసి ఆశ ,దాసరి మట్టయ్య, భరత్ రెడ్డి, కృష్ణారెడ్డి, మహమ్మదాపురంలో మాజీ ఎంపీటీసీ కొండేటి పవన్, సందీప్ రాథోడ్, భూక్య లాలు, ఉప్పలయ్య, లక్ష్మయ్య, నాగయ్య, మాజీ ఎంపీటీసీ కొండేటి లచ్చయ్య, సైదులు, కవిత, ఇందిర, రమాదేవి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రోడ్ల పై ధాన్యం ఆరబోయవద్దు: జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**



రైతులు రోడ్ల పై ధాన్యము ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని, రైతులు ధాన్యం రోడ్లపై ఆరబోయడం ప్రమాదకరమని ఎవరు కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయవద్దని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో అన్నారు. ధాన్యం ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు అన్నారు. కావున రైతులు గమనించి సహకరించాలి అన్నారు.గత సంవత్సరం యువకుడు ద్విచక్ర వాహనం పై రాత్రి సమయంలో చివ్వెంల నుండి వట్టిఖమ్మంపాహడ్ వైపు వెళుతుండగా రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యం గమనించక ప్రమాదానికి గురై ఒకరు మరణించారు. తుంగతుర్తి పరిధిలో వెలుగుపల్లి స్టేజి వద్ద ఆరబోసిన ధాన్యం కుప్పను గమనించక రాత్రి సమయంలో ద్విచక్ర వహనదారుడు ప్రమాదానికి గురై ఒకరు మరణించారని, సూర్యాపేట రూరల్ పరిధి బాలెంల వద్ద కూడా ఇలాంటి ప్రమాదానికి గురై వ్యక్తి చనిపోయారు అని ఎస్పి గుర్తు చేశారు. కొన్ని ప్రమాదాల్లో వ్యక్తులు గాయాలపాలయ్యారు అన్నారు.ధాన్యం అరబోయడం వల్ల ప్రమాదాలు జరిగి ఎవ్వరూ ప్రాణాలు కోల్పోవద్దు అని కోరారు, కావున రైతులు గమనించి రోడ్లపై ధాన్యం. ఆరబోయవద్దు అని విజ్ఞప్తి చేశారు. పోలీసు సూచనలు పాటిస్తూ సహకరించాలి అన్నారు. పోలీసు అధికారులు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి, రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెడ్‌గా ప్రొఫెసర్ సతీష్ కుమార్



**నాచారం,ఏప్రిల్ 07,మన సాక్షి:**

ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెడ్ గా ప్రొఫెసర్ పి సతీష్ కుమార్ నియమితులయ్యారు. హెడ్ గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ప్రొఫెసర్ పి సతీష్ కుమార్ ని విద్యార్థులు కలిసి పుష్పగుచ్చం తో స్వాగతం తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకుడు తోట శ్రీనివాస్, పరిశోధక విద్యార్థులు రవీందర్, వినోద, భాగ్య మరియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా మత్స్య సహకార సంఘం సర్వసభ్య సమావేశం



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 07 మన సాక్షి:**

జిల్లా కేంద్రంలోనీ ఎస్సార్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జిల్లా మత్స్య సహకార సంఘం మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ఏ.కాంత కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి,రాష్ట్ర ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జిల్లాకు జీవో 69 ద్వారా నాలుగు మినీ రిజర్వార్లు ఏర్పాటు కాబోతున్నాయని తద్వారా మత్స్యసంపద పెరగడం జరుగుతుందని చెప్పారు. నారాయణపేట జిల్లా నుంచి రాబోయే రోజుల్లో చేపల ఎగుమతి ఇతర రాష్ట్రాలకు దేశాలకు చేసే విధంగా కోల్డ్ స్టోరేజీల నిర్మాణం చేసేలా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాకు త్వరలో మత్స్య మహిళా సంఘాలకు ఫిష్ క్యాంటీన్లు గాని,ఫిష్ మార్కెటింగ్ గాని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని సభాముఖంగా తెలిపారు. జిల్లా మత్స్య సహకార సంఘం చేసే తీర్మానాలకు కుంభం శివకుమార్ రెడ్డి హర్షం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం సభ్యులు, డైరెక్టర్లు ,ఉపాధ్యక్షులు నరసింహనాయుడు, దామరగిద్ద పిఎసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, మద్దూర్,పిఎస్ సి ఎస్ చైర్మన్ నరసింహ, నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, జిల్లా ఆర్టిఏ నెంబర్ పోషల్ రాజేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనగిరి హనుమంతు, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం దేశానికే ఆదర్శం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల నెహ్రూనగర్ లోని రేషన్ షాప్ లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం అయ్యిందని దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రజా ప్రభుత్వం అని రాష్ట్రంలో ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా ఈరోజు ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అనడానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, కేఎన్ రాములు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, శ్రీకాంత్, కుమార్, రంజిత్, నాని, ఎల్లదాస్, దస్తగిర్, జగదీశ్, రాకేష్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**

తారానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్మిత దంత వైద్యశాల సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్మిత దంత వైద్యశాల వైద్యుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, టూత్ పేస్టులు, బ్రష్ లు అందజేసిన అనంతరం మాట్లాడుతూ “ పిల్లలు ఎక్కువగా దంతక్షయం, దంతాల కోత, చిగుళ్ళ ఇన్ ఫెక్షన్, సూక్ష్మ క్రిములు లేదా బాక్టీరియా వలన దంతవ్యాధుల బారిన పడుతుంటారు. దీనికి కారణాలు చక్కెర అధికంగా ఉన్న ఆహారము తీసుకోవడం వలన, అధిక వేడి లేదా చల్లని పానీయాలు తీసుకోవడం వలన, దంతాలను సరిగా శుభ్రపరచక పోవడం మొదలైనవి. ప్రతి ఒక్కరూ ఉదయము, సాయంత్రము తప్పనిసరిగా రెండు పూటలా బ్రష్ చేసుకోవాలి. ఆహారం తిన్న వెంటనే నీటితో నోటిని పుక్కిలించి దంతాలను సంరక్షించుకోవాలి “ అని తెలిపారు. అనంతరం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యనియమాలు సక్రమంగా పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించవచ్చని అన్నారు. మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి మరేమీలేదన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరో గ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్,అధ్యాపకులు, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పేరెల్లి సతీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**అర్వపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**



రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పేరెల్లి సతీష్ కుటుంబానికి అన్ని విధాలుగా రేఖ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని, రేఖ బోయినపల్లి, అన్నారు. సోమవారం సతీష్ కుటుంబానికి ఒక క్వింటాబియ్యం, ఫౌండేషన్ డైరెక్టర్ మడ్డి పద్మ అందజేశారు. ఆ కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోమ్మనబోయిన వెంకన్న, శివరాత్రి వీరయ్య, వజ్జ రవి, బండారి నాగరాజు, పేరెల్లి ఉపేందర్, షేక్ లతీఫ్, రాములు, పేరేల్లి ఉపేందర్, దోమల సైదులు, గిరిబాబు, బుర్ర వెంకన్న, మహేందర్ పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 07, మన సాక్షి :**




ప్రతి గ్రామంలో వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ తో పాటు కాళోజి యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కళాశాల విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఒకే సంవత్సరంలో ఎంబీబీఎస్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీని ప్రారంభించుకున్నం అని అన్నారు. త్వరలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కాళోజి యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ నందకుమార్ మాట్లాడుతూ నారాయణపేట మెడికల్ కాలేజీ పురోగతిలో ఉందని, కళాశాలకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, లైబ్రరీకి అవసరమైన 4 వేల పుస్తకాలను పంపిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్త కే. పురుషోత్తం రెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దాసరి ప్రసాద్ రావు, డాక్టర్ విజయ్, సీనియర్ జర్నలిస్టు పంతంగి రాంబాబు, డిసిసి మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి , రెడ్ క్రాస్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, వైద్య నిపుణులు ఆదిత్య,చంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళోత్సవం వేడుకలు

## ఆట పాటలతో అలరించిన కళాకారులు

**మందమర్రి రూరల్ 07,ఏప్రిల్ మన సాక్షి:**



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శిఖర ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో గల శ్రీ కోదండ రామాలయ ఆవరణలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళోత్సవ కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. ముందుగా అతిథులంతా కలిసి నటరాజ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిఖర ఆర్ట్స్ అధినేత, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పులేటి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ హాజరయ్యారు అనంతరం ఆయనమాట్లాడుతూ శ్రీరామ నవమిని పురస్కరించుకొని ప్రతి ఏటా ఇలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.

మట్టిలో మాణిక్యాల్లాంటి కళాకారులు మందమర్రి లో ఉన్నారని వీరంతా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కళాకారులకు ప్రభుత్వ పరంగా సహాయం అందించేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీ రాముడి భక్తి గీతంతో ప్రముఖ గాయకుడు బాలు ప్రారంభించారు. శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను అమితంగా అలరించాయి.

జబర్దస్త్ ఫేమ్ ప్రముఖ మిమిక్రి కళాకారుడు గౌరేష్ చేసిన మిమిక్రీ ప్రేక్షకులను అలరించింది. అనంతరం కళాకారులను నిర్వాహకులను కమిటీ సభ్యులు శాలువలతో సత్కరించి మెమోంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సకినాల శంకర్, మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద తిరుమలరెడ్డి,శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటి గౌరవ అధ్యక్షుడు బొద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు సంగార్తి సంతోష్, సీనియర్ కళాకారులు రాకం సంతోష్, కొండపర్తి సది, ఎర్రవేణి రమేష్ , అంతరుపుల మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారామచంద్ర స్వామి పట్టాభిషేకం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**



కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ కూకట్ పల్లి గ్రామంలో పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరుగుతున్న సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సీతారామచంద్రస్వామి సామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమంలో శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఆయన సతీమణి మాధవరం లక్ష్మీబాయి మరియు చైర్మన్ తులసిరావు దంపతులు స్థానిక భక్తులతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు తదితరులు పాల్గొని పట్టాభిషేకం ఘట్టాన్ని తిలకించారు.

# భూమి హద్దురాళ్ళు తొలగించారని ప్రజావాణిలో ఫిర్యాదు

**మందమర్రి రూరల్, ఏప్రిల్ 07,మన సాక్షి:**



బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పల్లె ప్రగతి కార్యక్రమాల్లో భాగంగా ఊర్లో ఉన్న ముళ్లపదలు పాడుపడ్డ బావులు ఇండ్లు తీసివేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల తుర్కపల్లి గ్రామ నివాసి అయిన మంద పద్మ వీరేశంలు. సోమవారం రోజున తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో తమకు న్యాయం చేయాలని కోరుతూ తహసిల్దార్ సతీష్ మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఎస్ఐ రాజశేఖర్ రామకృష్ణాపూర్ ఎ.స్సైలకు పిరియాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోని స్థానిక సర్పంచ్ భర్త తమ మూడున్నర గుంట ల భూమిలో ముళ్ళ పొదలు తీసివేశారు అదే అదనుగా పక్కనే గల భూ యజమాని తీసివేసిన ముళ్లపదలను కాల్చారు అనంతరం ట్రాక్టర్ తో చదును చేశారు. అదే క్రమంలో నా భూమికి వేసిన హద్దురాలను సైతం తొలగించారని ఆరోపించారు. ఈ విషయమై ఎన్నోసార్లు గ్రామ సర్పంచ్ భర్త అయినటువంటి ఫిరోజ్ కు తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై నాకు పట్టా చేసిన 205 సర్వే నెంబర్ లోని మూడున్నరగుంటల భూమికి విచారణ జరిపి తగు న్యాయం చేయగలరని తాసిల్దార్ సతీష్ కుమార్ ను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 07, మన సాక్షి :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం,ఆర్. డి. ఓ. రాంచందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రంగారెడ్డిని కలిసిన శ్రీ జ్యోతి బీమ్ భరత్

**రంగారెడ్డి జిల్లా,ఏప్రిల్ 07,మన సాక్షి:**



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని సోమవారం నగరంలోని ఆయన నివాసంలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతిభీమ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే తనకు సూచించినట్టు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి ఫలితం తప్పకుండా దక్కుతుందని ఎమ్మెల్యే ఆమెకు హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తను చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరినీ పార్టీలో కలుపుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని, పార్టీ విజయడంకా మోగాలని ఎమ్మెల్యే కితాబు ఇచ్చారు.

# భక్తుల కొంగు బంగారం శ్రీ రాజరాజేశ్వర స్వామి

**భీంగల్,ఏప్రిల్ 07,మన సాక్షి:**



వేల్పూర్ మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన పెద్దోళ్ల దివ్య భాస్కర్ రెడ్డి దంపతులు సోమవారం ఘనంగా స్వామి వారి పల్లకీ సేవ నిర్వహించారు. రామన్నపేట గ్రామం నుండి 2 కి.మీ.ల దూరంలో గల ప్రాచీన శైవ క్షేత్రం అయ్యలగుట్టపై వెలసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ కొంగుబంగారంగా వెలుగొందుతున్నాడు. ఈ సందర్భంగా పెద్దోళ్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... పాడి పంటలు సమృద్ధిగా పండాలని, సమస్త కుటుంబాలు, గ్రామస్తులు, ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని, పశు పక్ష్యాదులకు కూడా ఏ లోటు లేకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు జంగం త్రయంబకేశ్వర్, పెద్దోళ్ల సాయమ్మ బాలయ్య, పడకంటి కృష్ణవేణి పంచాక్షర్ రెడ్డి, ప్రేమలత మహిపాల్, లత రాజారెడ్డి, కంకణాల అరుంధతి రాజేశ్వర్, అనురాధ రవి, చిన్న లక్ష్మి రాజన్న, బూరుగుపల్లి సుమలత గంగారెడ్డి,హనుమాన్ దీక్ష భక్తులు, బోయలు, దరువు కళాకారులు, పడకంటి మొటాటి రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**కుల్కచర్ల, ఏప్రిల్ 07,మన సాక్షి:**

వాస్తవాలను ప్రజలకు చెప్పేటందుకే జై బాపు... జై భీమ్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్లికిచర్ల మరియు బొమ్మిరెడ్డి పల్లి గ్రామాలలో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో స్థానిక నాయకులతో కలిసి డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు జై భీమ్,జై బాపు, జై సంవిధాన్ అభియాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. స్వతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వతంత్రం అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు సంబంధించిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తున్న తీరును ప్రజలకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బోలుసాని భీమ్ రెడ్డి, బ్లాక్ టు అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, పాంబండ దేవాలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, యువ నాయకులు రవీందర్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ భీమ్ భాస్కర్, యువ నాయకులు చింతకాయల జంగయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**కుల్కచర్ల, ఏప్రిల్ 07,మన సాక్షి:**

కుల్కచర్ల మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో కుమ్మరి చిన్న స్వామి రాత్రి సమయంలో పొలం దగ్గర విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. ఈ విషయం తమ అనుచరులతో తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతునికి నివాళు లర్పించి,ప్రమాదానికి సంబంధించి కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 07, మన సాక్షి:**

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా బిసిలను మోసం చేస్తున్నదని నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాస్తవానికి రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులను రాజ్యాంగం కల్పించిందనీ ఆర్టికల్ 15(4), ఆర్టికల్ 16(4)ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు లేదా, ఇతర సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లేదని భావిస్తే వారికి సరైన ఆధారాలను గుర్తిస్తే( జనాభా లెక్కలు ఇతర శాస్త్రీయమైన ఆధారాలు) రిజర్వేషన్లు కల్పించవచ్చునని అన్నారు. రాష్ట్రంలో కుల గణన ద్వారా ఇప్పుడు సరైన ఆధారాలు జనాభా లెక్కలు శాస్త్రీయంగా తేలాయి కాబట్టి నిశ్చితంగా రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు అమలుపరచవచ్చన్నారు. అలాగే ఆర్టికల్ 242 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు రిజర్వేషన్ల విష యంలో రాష్ట్రాలకు సంపూర్ణ అధికారాలు ఉన్నాయన్నారు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992 ) ఆర్టికల్ 243 (ఓ) ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారం కోసం నియోజకవర్గాల ఏర్పాటు నియోజకవర్గాల రిజర్వేషన్లు వాటికి సంబంధించిన వివా దాలను న్యాయస్థానాలలో సవాలు చేయకూడదు అనే నిబంధన చేర్చారనీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే రాష్ట్రంలో తక్షణ మే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కానీముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అది ఇష్టం లేకనే కుంటి సాకులు చెబుతూ బాల్ ను ఢిల్లీ మీదికి నెట్టి డ్రామాలాడుతుందన్నారు. కేవలం బిజెపిని బదు నాం చేయాలని, రిజర్వేషన్లు అమలు చేసేందుకు విలున్నా అమలు చేయకుండా బిసిలను మోసం చేస్తున్నదని విమర్శించారు. ప్రజలు వాస్తవాలు గుర్తిస్తారనీ కాంగ్రెస్ కు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి



**అర్వపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**

ఉపాధి హామీ పనులను నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సోమవారం తమ సమస్యలను పరిష్కరించాలని జీ తాలు వెంటనే ఇవ్వాలని మెమొండర%శీ% అందజేశారు. చాలీచాలని జీతాలు ఇస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఆ జీతాలు కూడా నాలుగు నెలల నుండి రావటం లేదని ఈనెల అధ్యక్షుడు శివ, కార్యదర్శి బుడుగే వెంకన్న తెలిపారు. ఈ మేరకు మండల అభివృద్ధి అధికారి గోపికి వినతి పత్రం అందజేశారు , పై అధికారుల దృష్టికి తమ సమస్యలను తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతంగి మల్లయ్య, గంగ, ఆరె సైదులు, సుజాత, శైలజ, చంద్రం, మేడి ఏడుకొండలు, పరశు రాములు పాల్గొన్నారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**అర్వపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**




పుట్టిన పిల్లలు అందరూ ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యనగేష్ నాయక్ అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. నవజాత శిశు వులమరణాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన వివరాల ప్రకారం సంవత్సరానికి రెండు మిలియన్ పిల్లలు పుట్టిన వెంటనే మరణిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు పూర్తి అవగాహన కల్పించాలని, నవజాత శిశువులను ఆరోగ్యంగా ఉండేవిధంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోత్ బుచ్చి నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ చక్కయ్య, నర్సింగ్ ఆఫీసర్ కలమ్మ, గిరిజ, ఏఎన్ఎంజ్యోతి, హెచ్ఎం ఎకలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, జిల్లా నవనీత, దాసరి సునంద, ఆశ కార్యకర్తలు, మాగీ స్వరూప, మామిడి అరుణ, పాల్గొన్నారు.

# ఆధ్య నృత్య కళార్పణ

## అకాడమీ చిన్నారుల నృత్య ప్రదర్శన

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 07, మన సాక్షి :**





శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ ఆధ్య నృత్య కళార్పణ అకాడమీ చిన్నారులు ఆదివారం రాత్రి బ్రాహ్మణవాడి రామాలయంలో నృత్య ప్రదర్శన ప్రదర్శించారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మణవాడి రామాలయంలో పళ్ళ శ్రీ అనంతశయన స్వామి దేవస్థానం ఆలయ అర్చకులు మేఘ, శ్రీపాద్ కులకర్ణి దంపతుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ భాగంలో శ్రీ సీతారాముల కళ్యాణం నృత్య రూపంలో భరత నాట్య చారిణి జోషి హారతి గోపాలచార్య శిష్య బృందంతో కళ్యాణ రామ అంటూ , ఏమయ్యా రామ నీ మాయ అంటూ, శ్రీమన్నారాయణ అని జగత్ రక్షకుడు శ్రీరాముని కొనియాడుతూ నృత్య నృత్య ప్రదర్శన ప్రదర్శించారు. చిన్నారుల ఈ నృత్య ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.

# స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలి: డీఎస్పీ రాజశేఖర రాజు

**మిర్యాలగూడ,ఏప్రిల్ 07, మన సాక్షి:**



జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని,తద్వారా ప్రాణదాతలు కావాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ రక్తదాతలకు అభినందనలు తెలిపి,మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు మేము సైతం కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలు ఉన్నాయని, వీటితో పాటు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్త కొరత తీరాలంటే అపోహలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు.

ఈ రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతు లైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ప్రసంశా పత్రాలు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్ కు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ పీజీ కళాశాలల అధినేత ఆనుముల మధుసూదన్ రెడ్డి, జనయేత్రి ఫౌండేషన్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్ , డాక్టర్ బాలాజీ నల్గొండ జిల్లా , ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ దయాకర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు , జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 07, మన సాక్షి :**



భారతదేశంలో ఉద్యోగ కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న దాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. జయలక్ష్మి భూపాల్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అభినందన్ ఫంక్షన్ హాల్లో సిఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి అధ్యక్షతన సిఐటియు విస్తృతస్థాయి సమావేశం ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. జయలక్ష్మి భూపాల్ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు చట్టం, ఉద్యోగ భద్రత చట్టం, 8 గంటల పని విధానం ,సంఘం పెట్టుకునే హక్కు ,సంఘటితంగా పోరాడే హక్కు, సమ్మె హక్కు తదితర హక్కులతో కూడుకున్న అనేక చట్టాలన్నీ లేబర్ కోడ్లతో ఆవిరి అయిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడాపెట్టుబడుదారులకు ,యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్ లూ వెనక్కి తీసుకునేదాకా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ , జిల్లా ఉపాధ్యక్షులు జోషి , గోవిందరాజు ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నేత కాశీనాథ్, జిల్లా నాయకులు భీమ్సప్ప ,డి కృష్ణయ్య మహిళా సంఘాల వివోఏల జిల్లా అధ్యక్షు భీమేష్ ,జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి,మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు జయంతి,నాయకులు తిరుపతమ్మ, మణిమాల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దోమ,ఏప్రిల్ 07,మన సాక్షి:**

వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో బూత్ అధ్యక్షులు గుల్ల రాములు ఆధ్వర్యంలో 46వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా బిజెపి జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ కార్యకర్తలు దోమ నర్సింలు, ఉప్పరి పండు, బోయిని సారంగి, రామలింగం,మల్లేష్,చెన్నయ్య, హనుమంతు, ఇడిగి సాయి, బిజెపి యువ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



**దోమ,ఏప్రిల్ 07,మన సాక్షి:**

దోమ మండలం ఖమ్మం నాచారం గ్రామంలో దారుణ హత్యకు గురైన బోయిని మొగులయ్య పార్థివ దేహానికి డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి,అన్ని విధాలుగా అండగా ఉంటామని,హంతకునికి కఠినంగా శిక్షపడేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఇసుక లారీ పట్టివేత



**మిర్యాలగూడ, ఏప్రిల్ 07, మన సాక్షి :**

అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని మిర్యాలగూడ మండల పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అద్దంకి ' నార్కట్పల్లి రహదారిపై సోమవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కిష్టాపురం గ్రామ సమీపంలో ఇసుక లోడుతో వెళు న్న లారీని పట్టుకున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుక లారీని సీజ్ చేసి డ్రైవర్ భత్తుల రాజు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు .

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 07, మన సాక్షి:**

పట్టణంలోని రామచంద్రగూడెం సబ్ స్టేషన్ నుండి వచ్చే 11 కెవి ఫీడర్ లైన్ వర్క్ జరుగుతున్నందున రామచంద్రగూడెం,చైతన్య నగర్, తాళ్లగడ్డ, రాంనగర్ పరిసర ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వన్ టౌన్ ఏఈ పి.మహేష్ తెలిపారు. కావున గృహ,వాణిజ్య వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి,అధికారులకు సహకరించాలన్నారు.

## శ్రీ సీతారాముల వారి దర్శించుకున్న ఎమ్మెల్యే తనయుడు జునైద్



**రామసముద్రం,ఏప్రిల్7, మనసాక్షి**

రామసముద్రం మండలంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే తనయుడు జునైద్ జంగాలపల్లె గ్రామ స్థులు మేళతాలలతో ఘనస్వాగతం పలికారు గ్రామంలో గ్రామస్తులు ఆహ్వానం మేరకు శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. జునైద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని ఆదేవ దేవుడు సీతారాముల వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఆర్ వి శ్రీనివాస్ గౌడ్, అన్సర్ బాషా.జి. శివకుమార్ రెడ్డి,మండల మాలమహానాడు అధ్యక్షులు టి. కిట్ట. బిసి నాయకులు రెడ్డెప్ప బాషా,రమేష్, పూజారి గంగప్ప శ్రీనివాసులు, శీన వెంకటేష్, మునెప్ప శంకర్, పాపన్న, ఈశ్వర్ మండల నాయకులు,గ్రామ పెద్దలు గ్రామ స్థులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తోపుదర్తి సోదరుల వలలో చిక్కకండి

### కుల రాజకీయాలను ప్రోత్సహించడం మానండి

### జగన్ రాప్తాడు పర్యటనపై సునీత ఆగ్రహం

**అనంతపురం,ఏప్రిల్7:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటనపై స్పందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత.. సంచలన వ్యాఖ్యలు చేశారు.. మరోసారి తోపుదుర్తి సోదరులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆమె... జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటే రాప్తాడు వైసీపీ టికెట్ బీసీలకు ప్రకటించాలని డిమాండ్ చేశారు.. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన తప్పుడు మాటలు నమ్మి రాప్తాడులో ఫ్యాక్షన్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.. ఇద్దరి మధ్య జరిగిన గొడవను తోపుదుర్తి బ్రదర్స్ రాజకీయం చేస్తున్నారు.. లింగమయ్య మరణంపై మొదటిగా బాధపడిన వ్యక్తిని నేనే.. దాడి చేసిన వ్యక్తుల్ని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కూడా తరలించారు.. బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమే. జగన్ మోహన్ రెడ్డి.. లింగమయ్య కుటుంబానికి ఏదైనా సాయం అందించు.. అంతేగాని తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాట విని బీసీ కులాల్లో చిచ్చు పెట్టకు.. ఇప్పటికైనా చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేయడానికి నేను ముందుంటాను అని స్పష్టం చేశారు. జగన్ పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు.. జగన్‌ని రాకుండా ఆపే దమ్ము, ధైర్యం రెండూ ఉన్నాయి.. ఎక్కిన హెలికాప్టర్ ను దిగకుండా తిరిగి పంపే శక్తి కూడా ఉందన్నారు.. మా కార్యకర్తలు, నాయకులు కూడా అదే కోరుతున్నారు.. కానీ, మాకు సీఎం చంద్రబాబు ఇలాంటి సంస్కృతి నేర్పలేదన్నారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారు. వాహనాలు తనిఖీ చేసి.. మూడు వాహనాలకే అనుమతి ఇచ్చారు అని పాత ఘటనను గుర్తుచేశారు.. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ రెడ్డి వస్తున్నాడు.. ఇక్కడ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా బాధిత కుటు–ంబానికి సాయం చేయాలి.. ప్రకాష్ రెడ్డి చెప్పిన మాటలు విని జగన్ వస్తున్నాడు.. బీసీల మీద అంత ప్రేమ ఉంటే.. రాప్తాడు ఇంఛార్జ్‌ని బీసీకి ఇవ్వాలని సలహాఇచ్చారు. టీ–డీపీ నేతలు ఎక్కడా సంయమనం కోల్పోవద్దు.. ఎవరూ సహనం కోల్పోవద్దు అని సూచించారు.

## సుప్రీంలో మిథున్ రెడ్డికి ఊరట

### తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయవద్దు

### పోలీసులకు సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్7:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కింది.. మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కేసులో ఏపీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది.. మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.. మిథున్ రెడ్డి తరపున వాదనలు వినిపించారు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ.. ఈ పిటిషన్‌పై జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం విచారణ జరిపింది.. కాగా, మద్యం అమ్మకాలపై సీఐడీ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు మిథున్ రెడ్డి.. కాగా, మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గత నెలలో హైకోర్టును ఆశ్రయించారు మిథున్‌రెడ్డి.. ఆ పిటిషన్‌పై విచారణ సమయంలో సీఐడీ తరుపు న్యాయవాది మద్యం విధానంపై దర్యాప్తు తొలిదశలోనే ఉందని హైకోర్టుకు తెలియజేశారు.. ఎంపీ మిథున్‌రెడ్డిని నిందితుడిగా పేర్కొనలేదని చెప్పుకొచ్చారు.. దీంతో, ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది.. మరోవైపు.. మరుసటి రోజునే ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీకి చేరుకున్నాయనే ప్రచారం జరిగిన తరుణంలో.. ఎంపీ మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టులో ముందుస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం.. ఆ పిటిషన్‌పై ఈ రోజు విచారణ జరగడంతో పాటు.. తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు..

## శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న నిసార్ అహ్మద్

**రామసముద్రం,ఏప్రిల్ 07, మన సాక్షి:**



రామసముద్రం మండలంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలలో భాగంగా సోమవారం వైసిపి మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్ కెసిపల్లి గ్రామపంచాయతీ కురపల్లి గ్రామంలో గ్రామస్తులు ఆహ్వానం మేరకు శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని ఆ సీతారాముల వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, బిసి రాష్ట్ర వైసీపీ ఉపాధ్యక్షులు గెవన్న, విజయారెడ్డి, జీకే చంద్ర, విజయ్ కుమార్ రాజు,చంద్రశేఖర్, నవీన్,కృష్ణప్ప నాగప్ప, శ్రీనివాసులు, ఈశ్వరరెడ్డి, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రామాణికలు పాటించాలి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 7, మన సాక్షి :**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు భద్రతా ప్రామాణికలు పాటించాలని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య పేర్కొన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు సమీపంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, డిఎస్పి రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ పీ ఎన్ డి ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు

### 200 ఎకరాల్లో ఏర్పాటుకు యత్నం

### ప్రజల హెల్త్ వివరాలతో డిజిటల్ కార్డులు

### జూన్ 15నకుప్పంలో ప్రారంభం

### హెల్త్‌పై సిఎం చంద్రబాబు వివరణ

**అమరావతి,ఏప్రిల్7:** అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (ప్రకటించారు. రాజధాని అవసరాలతో పాటు,రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రులు నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం.. ప్రస్తుతం పైలట్‌గా డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్ ను కుప్పంలో చేశాం.. త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం.. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డ్స్ తయారు చేస్తాం.. త్వరలో పిల్లల హెల్త్ రికార్డు లను కూడా డిజిటల్ లాకర్ లో పెడతాం.. ఏపీలో అందరికీ ఐడీ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో సీఎం మాట్లాడుతూ.. ఏపీలో వైద్యం, ఆరోగ్యంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఏపీలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడించారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీనిపైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు– వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని.. ఆశించిన ఫలితాలు మాత్రం రావడంలేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని.. అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో 100 – 300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో డయాబెటీ–స్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సీఎం అన్నారు. ఎస్సీడీ సర్వే 2.0 జరిగిందని.. ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు. 8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ విషయంలో ఆడవాళ్లు ఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని.. దీనికి కారణం లిక్కర్ అని అన్నారు. న్యూరలాజికల్ ఇష్యూలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని.. ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటు–న్నార అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు.

# ఐపీవో బాటలో మూడు కంపెనీలు..

భారతీయ స్టాక్ మార్కెట్‌లో మూడు కంపెనీలు తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌లతో (ఐపీఓ) ప్రవేశించడానికి సిద్ధమవుతున్నాయి. ఈ సంస్థలు తమ ముసాయిదా ప్రాస్పెక్టస్‌లను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించాయి.




**పార్క్ మెడి వరల్డ్ లిమిటెడ్:**

ఈ సంస్థ "పార్క్" బ్రాండ్‌తో 13 %చీూదీ౦% గుర్తింపు పొందిన మల్టీ-సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్వహిస్తోంది. ఐపీఓ ద్వారా రూ. 1,260 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆఫర్‌లో కొత్త షేర్లతో పాటు ప్రస్తుత వాటాదారుల విక్రయానికి కూడా అవకాశం ఉంది. 2024 సెప్టెంబర్ 30 నాటి గణాంకాల ప్రకారం, 3,000 పడకల సామర్థ్యంతో పార్క్ మెడి వరల్డ్ ఉత్తర భారతదేశంలో రెండవ అతిపెద్ద ప్రైవేట్ ఆసుపత్రుల గొలుసుగా ఉంది. హర్యానాలో 1,600 పడకలతో రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రైవేట్ హాస్పిటల్ చెయిన్‌గా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, సీఎల్ఎస్ఏ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్ ప్రైవేట్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా పనిచేస్తున్నాయి.

**జైన్ రిసోర్స్ రీసైక్లింగ్ లిమిటెడ్:**

ఈ సంస్థ నాన్-ఫెర్రస్ మెటల్ రీసైక్లింగ్ రంగంలో పనిచేస్తోంది. ఐపీఓ ద్వారా రూ. 2,000 కోట్లు సమీకరించాలని యోచిస్తోంది. ఈ ఆఫర్‌లో కొత్త షేర్లతో పాటు ప్రస్తుత వాటాదారుల విక్రయానికి కూడా అవకాశం ఉంది. 2022-2024 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో ఆదాయంపరంగా భారత్‌లో అతి పెద్దదైన, వేగంగా వృద్ధి చెందుతున్న నాన్-ఫెర్రస్ మెటల్ రీసైక్లింగ్ దిగ్గజంగా కంపెనీ కార్యకలాపాలు సాగిస్తోంది. లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో లెడ్ ఇన్‌గోట్ బ్రాండ్‌ను లిస్ట్ చేసిన రెండు దేశీయ రీసైక్లింగ్ కంపెనీల్లో జైన్ రిసోర్స్ ఒకటి. బీఆర్ఎల్ఎంలతో సంప్రదింపుల ఆధారంగా రూ. 100 కోట్ల వరకు ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్ చేపట్టే అంశాన్ని కంపెనీ పరిశీలించనుంది. ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్ పూర్తయితే, సమీకరించిన మొత్తాన్ని తాజా ఇష్యూ నుంచి తగ్గిస్తారు. ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను నిర్దిష్ట రుణాలను చెల్లించడం కోసం, ఇతర కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించనుంది. డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్, పీఎల్ క్యాపిటల్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

**ప్రోజీల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్:**

ఈ సంస్థ గ్రీన్ ఎనర్జీ రంగంలో కార్యకలాపాలు సాగిస్తుంది. ఈ సంస్థ %ఖూూ% ద్వారా 700కోట్లు సమీకరించే యోచనలో ఉంది. ఒక్కో షేర్ ముఖ విలువ 2 రూపాయలుగా నిర్ణయించారు.

# అమెరికా సుంకాలు మనపై తగ్గుతాయా?



### భారత్‌తో ట్రంప్ చర్చలు?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన సుంకాలు తగ్గుతాయనే భావనలు వినిపిస్తున్నాయి. సుంకాలపై భారత్‌తో పాటు వియత్నాం, ఇజ్రాయెల్ దేశాలతో అమెరికా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. స్వయంగా ట్రంప్ ఆయా దేశాల ప్రతినిధులతో ఈ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇవి ఫలిస్తే ఆయా దేశాలతో అమెరికా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉంది.

ముందు వచ్చినవారికే అవకాశం.. ట్రంప్ కుమారుడు: టారిఫ్‌లు ప్రకటించిన మరుసటిరోజు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. సుంకాలపై చర్చలకు తాను సిద్ధమేనంటూ సంకేతాలిచ్చారు. అమెరికా నుంచి ఇతర దేశాలు వసూలు చేస్తున్న దాని ఆధారంగానే వారిపై టారిఫ్‌లు విధించామన్న ట్రంప్.. ఇదంతా పరస్పర చర్యగా పేర్కొన్నారు. ఈ సుంకాలు అమల్లోకి రాగానే.. చాలా దేశాలు తమ గురించి ఆలోచించడం మొదలుపెట్టాయన్నారు. దీంతో ఆయా దేశాలు అమెరికా కోసం ఏదైనా చేస్తామని అంటున్నాయని వెల్లడించారు. ఏ దేశమైనా అలా ముందుకొచ్చి ఆఫర్ ఇస్తే.. వారితో సుంకాలపై చర్చించేందుకు సిద్ధమేనన్నారు. ఇక, ఇదే విషయంపై ఆయన కుమారుడు ఎరిక్ ట్రంప్ కూడా ఆసక్తికర పోస్టు చేశారు. సుంకాలపై ముందుగా చర్చలకు వచ్చే దేశాలకు మంచి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.

అబ్బే అదేం లేదు.. పాలకవర్గాలు: ఈ ప్రకటనలపై ట్రంప్ పాలకవర్గం చేస్తున్న వ్యాఖ్యలు భిన్నంగా ఉన్నాయి. సుంకాలపై ట్రంప్ ఏ దేశాలతోనూ ఒప్పందం కుదుర్చుకునే అవకాశం లేదని అంటున్నాయి. ఈ నెల 2న ట్రంప్ పలు దేశాలపై పరస్పర సుంకాలు ప్రకటించారు. అమెరికాకు దిగుమతి అయ్యే ప్రతి వస్తువు పైనా కనిష్ఠంగా 10% నుంచి గరిష్ఠంగా 49 శాతం వరకు సుంకాలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. తమతో వాణిజ్య లావాదేవీలు ఉన్న దేశాలన్నింటిపైనా ఆయన టారిఫ్‌లు వేశారు. భారత్‌పై 26 శాతం, వియత్నాంపై 46 శాతం, ఇజ్రాయెల్‌పై 17 శాతం సుంకాలు విధించారు.

**ధనవంతులు కావడానికి ఇదే గొప్ప సమయం**

**అనిశ్చితి పరిణామాలపై ట్రంప్ వ్యాఖ్యలు**

వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల దెబ్బకు అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా పలు మార్కెట్లు కుదేలయ్యాయి. ఈ ఆర్థిక అనిశ్చితులతో ఆ దేశంలో మాంద్యం తప్పదనే భయాలూ వెంటాడుతున్నాయి. ఈ పరిణామాలపై ట్రంప్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'అమెరికాలోకి చాలామంది ఇన్వెస్టర్లు వస్తున్నారు. పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు. దీనిపై నా విధానాల్లో ఎలాంటి మార్పు ఉండబోదు. మునుపెన్నడూ లేనివిధంగా ధనవంతులు కావడానికి ఇదే గొప్ప సమయం' అని తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో ట్రంప్ రాసుకొచ్చారు. గురు, శుక్ర వారాల్లో అమెరికా మార్కెట్ విలువ ఏకంగా 5 ట్రిలియన్ డాలర్ల మేర తరిగిపోయింది. ఈ పరిణామాలు ఆర్థిక మాంద్యానికి దారితీస్తాయని ఇప్పటికే పలువురు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

# మార్కెట్లు ఫట్.. బఫెట్ సంపద హైజంప్

## జనవరి నుంచే రూ.1.10 లక్షల కోట్లు పెరిగింది



అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచీ, ప్రపంచ దేశాలను వాణిజ్య యుద్ధ భయాలు చుట్టుముట్టాయి. ప్రతీకార సుంకాలు విధిస్తామనే హెచ్చరికలతో, అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా స్టాక్‌మార్కెట్లు కుదేలయ్యాయి. ఫలితంగా 2025లో ప్రపంచ కుబేరుల సంపద భారీగా హరించుకుపోయింది. ఇంత మార్కెట్ పతనంలోనూ.. అమెరికా దిగ్గజ మదుపరి వారెన్ బఫెట్ సంపద ఈ ఏడాదిలోనే 12.7 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.10 లక్షల కోట్లు) మేర పెరగడం విశేషం. బఫెట్ దీర్ఘకాల దృక్పథంతో పెట్టుబడులు పెట్టడమే ఇందుకు కారణం. అమెరికా మార్కెట్లలో పరిణామాలను ముందుగానే ఊహించి, అక్కడి దిగ్గజ కంపెనీల్లోని తన వాటాలు విక్రయించి, విలువ పెరుగుతుందని అంచనా వేసిన జపాన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడమే బఫెట్ సంస్థ సంపద విలువ పెరగడానికి కారణం.

ఈ ఏడాది జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పగ్గాలు చేపట్టాక, అమెరికా స్టాక్‌మార్కెట్లలో కంపెనీల మార్కెట్ విలువ దాదాపు 8 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.688 లక్షల కోట్లు) ఆవిరైంది. ఇందులో 5 లక్షల కోట్ల డాలర్లు.. వివిధ దేశాలపై విధించనున్న సుంకాల ప్రకటన అనంతరం గత గురు - శుక్రవారాల్లోనే తుడిచిపెట్టుకుపోయింది. శుక్రవారం ఒక్కరోజే 329 బి.డాలర్ల సంపద ఆవిరైంది. కొవిడ్-19 సంక్షోభం తర్వాత అమెరికా మార్కెట్లకు ఇదే అతిపెద్ద ఒకరోజు నష్టం. ప్రపంచంలోని 500 మంది అగ్రగామి కుబేరుల సంపద విలువ గురువారం ఒక్కరోజే 208 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.17.73 లక్షల కోట్లు) తగ్గింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీ ప్రకారం.. కొవిడ్-19 పరిణామాల తర్వాత ఈ స్థాయిలో వీరు సంపద కోల్పోవడం ఇప్పుడే.

ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఎలాన్ మస్క్ సంపద 130 బి.డాలర్లు తగ్గింది. జెఫ్ బెజోస్ సంపద 45.2 బి.డాలర్లు తగ్గి 193 బి.డాలర్లకు, జుకర్‌బర్గ్ సంపద 28.1 బి.డాలర్లు తగ్గి 179 బి.డాలర్లకు పరిమితమైంది. బెర్నార్డ్ ఆర్నాల్ట్ 18.6 బి.డాలర్లు, బిల్ గేట్స్ 3.38 బి.డాలర్ల సంపద కోల్పోయారు.

ఒక పక్క కుబేరులు సంపద కోల్పోతుంటే.. బఫెట్ సంస్థ బెర్క్‌షైర్ హాత్‌వే మాత్రం ముందుగానే యాపిల్, బ్యాంక్ ఆఫ్ అమెరికాల్లో వాటాలు తగ్గించుకుని, నగదు నిల్వలను పెంచుకుంది. ఈ నిధులను జపాన్ సంస్థలు మిత్సుయ్, మిత్సుబిషి, సుమిటోమో, ఇటోచు, మారుబెనిల్లో వాటాలు పెంచుకునేందుకు వెచ్చించింది. ప్రస్తుతం మిత్సుయ్‌లో 9.82%, మిత్సుబిషి (9.67%), సుమిటోమో (9.29%), ఇటోచు (8.53%), మారుబెనీ (9.30%)ల్లో వాటాలు బఫెట్‌కు ఉన్నాయి. ఈ కంపెనీల షేర్లు లాభపడటంతో, బెర్క్‌షైర్ మార్కెట్ విలువ 1.14 ట్రి.డాలర్లు పెరిగింది.

## పసిడి, వెండి ధరలు భారీగా పతనం

**రూ.2400 తగ్గిన మేలిమి బంగారం 10 గ్రాములు**

**రూ.8,000కు పైగా తగ్గిన కిలో వెండి ధర**

గతేడాది కాలంగా ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్న బంగారం, వెండి ధరల్లో ఒక్కసారిగా భారీ కుదుపు ఏర్పడుతోంది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) మేలిమి బంగారం ధర శుక్రవారం ఒక్కరోజే 80 డాలర్లకు పైగా తగ్గడం, వెండి ధర కూడా కిలోకు ఈ స్థాయిలోనే పతనం కావడంతో.. దేశీయంగా కూడా ఈ లోహాల ధరలు భారీగా దిగి వచ్చాయి. హైదరాబాద్ బులియన్ విపణిలో శుక్రవారం రాత్రి 11 గంటల సమయానికి 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్ల) బంగారం ధర రూ.2,400 తగ్గి రూ.91,000 వద్ద ట్రేడ్ అవుతోంది. కిలో వెండి ధర రూ.8,000కు పైగా తగ్గి రూ.89,800 వద్ద ట్రేడ్ అవుతోంది. ఈనెల 1న 10 గ్రాముల మేలిమి బంగారం రూ.94,000 మించగా, ఇప్పుడు రూ.3,000 తగ్గింది.

# టాటా క్యాపిటల్ రూ.17,000 కోట్ల ఐపీఓ

**కాన్ఫిడెన్షియల్ ప్రీ-ఫైలింగ్ విధానంలో సెబీకి ముసాయిదా పత్రాలు దాఖలు**




టాటా గ్రూప్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ.. టాటా క్యాపిటల్ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఈ మేరకు కంపెనీ ఈ నెల 4న మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి కాన్ఫిడెన్షియల్ ప్రీ-ఫైలింగ్ విధానంలో ముసాయిదా పత్రాలు సమర్పించింది. ఐపీఓ ద్వారా కంపెనీ దాదాపు 200 కోట్ల డాలర్లు (సుమారు రూ.17,000 కోట్లు) సమీకరించాలని భావిస్తోంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా టాటా క్యాపిటల్ విలువను 1,100 కోట్ల డాలర్లు (రూ.93,500 కోట్లు)గా లెక్కగట్టినట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇష్యూలో భాగంగా రూ.10 ముఖ విలువతో కూడిన కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేయటంతో పాటు కొంత మంది వాటాదారులు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫఎస్) రూపంలో తమ వాటాలను విక్రయించనున్నట్లు ముసాయిదా పత్రాల్లో టాటా క్యాపిటల్ వెల్లడించింది. అప్పర్ లేయర్ ఎన్‌బీఎఫ్‌సీ సంస్థలు స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావాలన్న భారతీయ రిజర్వ్

బ్యాంక్ (ఆర్‌బీఐ) నిబంధనలకు అనుగుణంగా టాటా క్యాపిటల్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ప్రస్తుతం టాటా క్యాపిటల్‌లో హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్‌కు 92.83 శాతం వాటా ఉంది. రెండేళ్ల వ్యవధిలో టాటా గ్రూప్ నుంచి వస్తున్న రెండో ఐపీఓ ఇది. 2023లో టాటా టెక్నాలజీస్ స్టాక్ మార్కెట్లో లిస్టయిన సంగతి తెలిసిందే.



# నెమ్మదించిన కో-వర్కింగ్ కార్యాలయాల అద్దె వ్యాపారం

## జనవరి- మార్చిలో 43% క్షీణత: సీబీఆర్ఈ

దిల్లీ: ప్రస్తుత సంవత్సరం జనవరి-మార్చిలో కో-వర్కింగ్ కార్యాలయాల నిర్వాహక సంస్థలు అద్దెకు ఇచ్చిన కార్యాలయాల స్థలం 43 శాతం తగ్గి 21.6 లక్షల చదరపు అడుగులకు పరిమితమైంది. కిందటేడాది ఇదే సమయంలో ఇవి 37.6 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు ఇచ్చాయి. దిల్లీ ఎన్‌సీఆర్, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, పుణె, అహ్మదాబాద్, కోచి.. ఈ తొమ్మిది నగరాలపై స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ సీబీఆర్ఈ పై వివరాలను వెల్లడించింది. స్థిరాస్తి యజమానుల నుంచి కార్యాలయాలను అద్దెకు తీసుకొని వాటిని తిరిగి కో-వర్కింగ్ కార్యకలాపాల కోసం కార్పొరేట్లకు ఈ కో-వర్కింగ్ సంస్థలు అద్దెకు ఇస్తుంటాయి. వీవర్క్ ఇండియా, స్మార్ట్‌వర్క్స్, ఆఫీస్ (ఏడబ్ల్యూఎఫ్ఐఎస్), ఇంకస్‌పేజ్, సింప్లివర్క్, ఇండిక్యూబ్ లాంటివి కో-వర్కింగ్ విభాగంలో ప్రధాన సంస్థలుగా ఉన్నాయి. కొవిడ్-19 పరిణామాల తర్వాత కో-వర్కింగ్ కార్యాలయాల కోసం గిరాకీ గణనీయంగా పెరిగింది. సీబీఆర్ఈ వెల్లడించిన వివరాల ప్రకారం...కార్యాలయాల అద్దె లావాదేవీల్లో కో-వర్కింగ్ స్పేస్ నిర్వాహక సంస్థల వాటా జనవరి-మార్చిలో 12 శాతానికి తగ్గింది. ఏడాదిక్రితం ఇది 22 శాతంగా ఉంది. ఈ ఏడాది జనవరిలో తొమ్మిది నగరాల్లో స్థూలంగా కార్యాలయాల కోసం అద్దెకు ఇచ్చిన స్థల విస్తీర్ణం 5 శాతం పెరిగి 171 లక్షల చదరపు అడుగుల నుంచి 180 లక్షల చదరపు అడుగులకు పెరిగింది.భారత్‌లో జీసీసీల ఏర్పాటులో అమెరికా అగ్రభాగంలో ఉండగా..

ఐరోపా, ఆసియాకు చెందిన దేశాలు కూడా ఆ దేశాన్ని అనుసరిస్తున్నాయి. కార్యాలయాల స్థలాలకు గిరాకీని పెంచడంలో సాంకేతిక, బీఎఫ్ఎస్ఐ రంగాలు

కీలక పాత్ర పోషిస్తున్నాయి.'గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)లకు ప్రధాన కేంద్రంగా అవతరించే దిశలో భారత్ అడుగులు వేస్తోంది. 2025లో అద్దెకు తీసుకున్న మొత్తం కార్యాలయాల స్థలంలో జీసీసీల వాటానే 35-40 శాతంగా ఉంది. ప్రభుత్వ అనుకూల విధానాలు, మెట్రో నగరాలతో పాటు ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ విస్తరణ ఇందుకు దోహదం చేస్తుంద'ని సీబీఆర్ఈ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ (సలహా, లావాదేవీల సేవలు) రామ్ చంద్నాని తెలిపారు.



# సేతుపతి సరసన?

తన తదుపరి చిత్రం కోసం విజయ్ సేతుపతిని ఎంపిక చేసుకుని ఆశ్చర్య పరిచిన పూరి జగన్నాధ్... ఇప్పుడు మరో టాలెంటెడ్ నటిని తన ప్రాజెక్ట్ లోకి తీసుకున్నారని తెలు స్తోంది. అందానికి, అభినయానికి కేరాఫ్ అడ్రెస్ అయిన టబు.. పూరి చిత్రానికి సైన్ చేసిందని సమాచారం!!

# వారియర్ గర్ల్‌ఫ్రెండ్

'ది గర్ల్ ఫ్రెండ్'గా సినీ ప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి రష్మిక. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ నాయికా ప్రాధాన్య చిత్రాన్ని రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మించారు. దీక్షిత్ శెట్టి హీరో. ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం రష్మిక పుట్టినరోజు సందర్భంగా ఆమె కొత్త పోస్టర్‌తో పాటు "రేయి లోలోతుల సితార" అంటూ సాగే పాట టీజర్‌ను విడుదల చేశారు. ఆ కొత్త పోస్టర్‌లో రష్మిక కత్తి, గన్‌తో వారియర్ లుక్‌లో కనిపించిన తీరు ఆసక్తి రేకెత్తించింది. "బలమైన భావోద్వేగాలు నిండిన అందమైన ప్రేమకథతో రూపొందిన చిత్రమిది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్.





# ఎన్టీఆర్‌తో పాట.. ఒత్తిడిగా ఉంది: హృతిక్

తనకెంతో ఇష్టమైన సహనటుడు కథానాయకుడు ఎన్టీఆర్ అన్నారు బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్. ప్రస్తుతం వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాని యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇది ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉండగా.. దీనికి సంబంధించి కొన్ని ఆసక్తికర విశేషాల్ని హృతిక్ రోషన్ ఓ వేడుకలో పంచుకున్నారు. "ఈ చిత్రంలో భాగమైనందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఒక్క పాట మినహా చిత్రీకరణ దాదాపు పూర్తయింది. త్వరలో చేయనున్న ఆ పాట నాకు.. ఎన్టీఆర్‌కు మధ్య ఉండనుంది. దాని విషయంలో కొంచెం ఒత్తిడిగా ఉంది. ఎందుకంటే తారక్ గొప్ప నటుడు. ఆ పాటని నేను బాగా చేస్తానని ఆశిస్తున్నా. ఈ 'వార్ 2' పార్ట్:1 కంటే భారీగా.. మరింత అద్భుతంగా ఉండనుందని ప్రేక్షకులకు మాటిస్తున్నా. ఆగస్టు 14న ఈ చిత్రాన్ని చూసేందుకు నేనూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నా" అని హృతిక్ తెలిపారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో హృతిక్ రా ఏజెంట్ మేజర్ కబీర్‌గా కనిపించనుండగా.. వీరేంద్ర రఘునాథ్ అనే మరో శక్తిమంతమైన పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నట్లు సమాచారం.



# 'ముత్తయ్య' సినిమా కల

వయసు ఏడు పదులు. సినిమాల్లో నటించాలనేది కల. ఆ వయసులో తన కలని నెరవేర్చుకోవడం కోసం ఆ వృద్ధుడు చేసిన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'ముత్తయ్య' చూడాల్సిందే. త్వరలోనే ఈటీవీ విన్‌లో ప్రదర్శితం కానున్న ఈ సినిమాకి భాస్కర్ మౌర్య దర్శకత్వం వహించారు. వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. 'బలగం', 'బాపు' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న కె.సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణచంద్ర, మౌనిక బొమ్మ కీలకపాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై పురస్కారాల్ని సొంతం చేసుకుంది. నిర్మాతలు మాట్లాడుతూ "కంటెంట్ ప్రధానంగా సాగే ఓ గొప్ప చిత్రమిది. ఓ వృద్ధుడి కలని.. ఆ కల కోసం చేసిన ప్రయాణాన్ని ఎంతో స్ఫూర్తిదాయకంగా తెరపైకి తీసుకొచ్చారు దర్శకుడు భాస్కర్ మౌర్య. అసోసియేట్ నిర్మాత హేమంత్ కుమార్, ఛాయాగ్రాహకుడు, సహనిర్మాత దివాకర్ మణి చక్కటి సహకారం అందించారు. ఈటీవీ విన్ ఎన్నో క్లాసిక్ సినిమాల్ని స్ట్రీమింగ్ చేసింది. ఈ వేసవి చివర్లో 'ముత్తయ్య' ఈ వేదికపై సందడి చేస్తుంద"ని తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్.




# ప్రియమారా.. మౌనాల చాటు మాటలే తెలియదా!

ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి జంటగా నితిన్ – భరత్ సంయుక్తంగా తెరకెక్కించిన చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. మాంక్స్ అండ్ మంకీస్ సంస్థ నిర్మించింది. సత్య, మురళీధర్ గౌడ్, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 11న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర నాలుగో గీతాన్ని శనివారం విడుదల చేశారు. "ప్రియమార.. మౌనాల చాటు మాటలే తెలియదా" అంటూ సాగిన ఈ మెలోడీ పాటకు రథన్ స్వరాలు సమకూర్చగా.. రాకేందు మౌళి సాహిత్యమందించారు. శరత్ సంతోశ్, లిప్సిక సంయుక్తంగా ఆలపించారు. పాటలో ప్రదీప్ – దీపిక కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. "వినూత్నమైన ప్రేమకథతో రూపొందిన కుటుంబ కథా చిత్రమిది. వినోదంతో పాటు కథలోని మలుపులు అందర్నీ అలరిస్తాయి" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి కూర్పు: కోదాటి పవన్ కల్యాణ్, ఛాయాగ్రహణం: ఎంఎన్ బాలరెడ్డి.

# అక్షయ్ ఖన్నా అరంగేట్రం

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (PVCU)ను ప్రేక్షకులను పరిచయం చేసిన 'హను-మాన్' పాన్-ఇండియా విజయం తర్వాత, ఈ ఫ్రాంచైజీలోని మూడవ ప్రాజెక్ట్ "మహాకాళి". PVCUలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. RKD స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఇటీవల 'చావా'లో తన పవర్ ఫుల్ నటనతో చెరగని ముద్ర వేసిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా "మహాకాళి" తారాగణంలో చేరబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి!!



Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.No.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.